మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

గురువారం 20 జూన్ 2024 పేజీలు 8

# ధరణి పోర్టల్ పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించండి

- ధరణి ఫిర్యాదుల పరిష్కారం కోసం ప్రతిరోజు టెలికాన్ఫరెన్స్ నిర్వహిస్తాను
- జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ధరణి స్పెషల్ డ్రైవ్‌లో పెండింగ్ భూసమస్యలను రానున్న పది రోజుల్లో పరిష్కరించాలని నాగర్ కర్నూల్ నూతన కలెక్టర్ బదావత్ సంతోష్, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ కె సీతారామారావు తో కలిసి ఆర్డీవోలు తాసిల్దారులతో ధరణి పెండింగ్ ఫిర్యాదుల పరిష్కారానికై జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ సీతారామారావుని జిల్లా వ్యాప్తంగా ఉన్న పెండింగ్ దరఖాస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధరణిలో వివిధ మాడ్యూల్స్ కింద దాఖలైన దరఖాస్తులను తక్షణమే పరిశీలిస్తూ, యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని ఆదేశించారు. ఆయా దరఖాస్తులకు సంబంధించి ఇప్పటికే క్షేత్ర స్థాయి పరిశీలన పూర్తయిన వాటిని మూడు, నాలుగు రోజుల్లో పరిష్కరించాలని, ఏ ఒక్క దరఖాస్తు కూడా పెండిం గ్‌లో లేకుండా వారం వ్యవధిలోపు అన్నింటినీ పరిష్కరించాలని స్పష్టమైన గడువు విధించారు. తను ప్రతిరోజు ధరణి దరఖాస్తుల పరిష్కారం పై పర్యవేక్షణ ఉంటుందన్నారు. రోజువారిగా ధరణి ఫిర్యాదుల పరిష్కార వివరాలను తెలుసుకోనున్నట్లు తెలిపారు. ధరణి ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలన్నారు. రోజువారి ప్రగతిని సాధించి, మండలాల్లో పెండింగ్ ఫిర్యాదులు లేకుండా చూడాలన్నారు. తాహసిల్దార్లు నిబద్ధతతో పనిచేసే జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కలెక్టర్ తెలిపారు. అలసత్వానికి ఏమాత్రం తావు లేకుండా, దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచిం చారు. అధికంగా ధరణి దరఖాస్తులు పెండింగ్లో ఉన్న మండలాల అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించి పూర్తి చేయాలన్నారు. మండలాల వారీగా ఉన్న పెండింగ్ దరఖాస్తుల వివరాలను తహసిల్దారుల వారీగా అడిగి తెలుసుకున్నారు. ధరణి ఫిర్యాదుల పరిష్కారం కోసం తను ప్రతిరోజు టెలికాన్ఫరెన్స్ నిర్వహిస్తానని తెలిపారు. సంబంధిత మండలాల తాహసిల్దార్లతో ఆర్డీవోలు రోజుగా పర్యవేక్షణ చేసి ధరణి ఫిర్యాదులు త్వరితగతిన పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆర్డీవోలను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా తమ మండలాల పరిధిలో ఉన్న మిల్లులను తాసిల్దార్లు సందర్శించి, ఆయా మిల్లులకు కేటాయించిన వరి ధాన్యం వివరాలతో పాటు ప్రస్తుతం మిల్లులో ఉన్న స్టాక్ ఎంత ఉంది ఇప్పటివరకు సీఎంఆర్ కు అందించిన రోజువారి బియ్యం వివరాలను తనకు తెలియజేయాలని తాహసిల్దారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాతో ముడిపడిన అర్జీలను కూడా వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. అంతకుముందు మండలాల వారిగా తాహసిల్దార్లను పరిచయం చేసుకున్నారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, ఆర్టీవోలు నాగరాజ్, శ్రీనివాసులు, మాధవి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు జాకీర్ అలీ శ్రీనివాసులు, కార్తీక్ కుమార్, ఈడియం నరేష్, ధరణి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### బాలికల ఉన్నత విద్యకు..

# ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలి

- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి
- అన్ని దానాలలోకెల్లా విద్యాదానం గొప్పది
- ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అద్భుతమైన ఫలితాలు సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలి
- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి





**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** బాలికలని ఉన్నత విద్యనభ్యసించే దిశగా ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. గ్రామస్థాయిలో తెలుగు మీడియం ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉత్తమ ప్రతిభ కనబరిచిన బాలికలకు బుధవారం గ్రామీణ భాగస్వామ్య సంస్థ (వీఐపీ) ఆధ్వర్యంలో బహుమతుల ప్రధాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి, వనపర్తి శాసనసభ్యులు మేఘా రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వీరు పదో తరగతి లో ప్రతిభ కనబర్చిన బాలికలకు వీఐపీ సంస్థ తరపున రూ.5వేల నగదు బహుమతి, రూ.20 వేల ఫిక్స్ డిపాజిట్ లను ప్రదానం చేశారు. అదేవిధంగా విద్యార్థుల తల్లిదండ్రులకు సన్మానం, పాఠశాలకు, గ్రామ పంచాయతీ కి మొక్కలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు మాట్లాడుతూ పేదరికం, అక్షరస్యత రెండింటికి పరస్పర సంబంధం ఉంటుందని, పేదరికాన్ని అక్షరాస్యత ద్వారా నిర్మూలించగలమని అన్నారు. బాలికల ఉన్నత విద్యకు ప్రోత్సాహం కల్పించడం ఎంతో ముఖ్యమని చెప్పారు. కష్టపడి చదివితే ఎంతో ఎత్తుకు ఎదగవచ్చన్నారు. పదో తరగతిలో మంచి మార్కులు సాధించిన బాలికలు ఇంటర్ లో కూడా టాపర్స్ గా నిలవాలన్నారు. ఏ రంగంలో ఉన్న అందరికంటే ముందుండాలనే సంకల్పం ఉండాలని, ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలని సూచించారు. ఈ రోజు వనపర్తిలో

మిగతా 2లో

### పునరావాస కేంద్రాల్లో పనులు

# నిర్ణీత సమయంలో పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్





**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** నెట్టెంపాడు ఎత్తిపోతల ప్రాజెక్టు లో భాగంగా వివిధ రిజర్వాయర్ల పరిధిలో నిర్వాసిత గ్రామాల ప్రజలకు నిర్మించిన పునరావాస కేంద్రాల్లో చేపట్టిన అన్ని పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం ఐడిఓసి కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టుల పరిస్థితిపై ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పునరావాస కేంద్రాల్లో నిర్వాసితుల సౌకర్యార్థం పాటశాల, అంగన్వాడి కేంద్రాలు, కమ్యూనిటి హాల్స్ తదితర భవన నిర్మాణాలను నిబంధనలకు అనుగుణంగా నిర్మించాలన్నారు. నెట్టెంపాడు ఎత్తిపోతల ప్రాజెక్టు కింద ఉన్న రిజర్వాయర్ల నీటి సామర్థ్యం, ఆయకట్టు వివరాలు, వివిధ ప్యాకేజీ పనుల ప్రస్తుత పరిస్థితి, ఇంకా ఎన్ని ఎకరాలు భూ సేకరణ చేయాల్సి ఉంది అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. గట్టు ఎత్తిపోతల పథకం కు ఇప్పటిదాకా సేకరించిన భూముల ప్రస్తుత వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆర్డీఎస్ ద్వారా జిల్లాలోని ఆయకట్టుకు అనుకున్నంత స్థాయిలో నీటిని వినియోగించకపోవడానికి కారణాలు, తుమ్మిళ్ల రిజర్వాయర్ల ద్వారా ఎంత నీటిని ఆయకట్టుకు అందించేందుకు అవకాశం ఉందని అడిగారు.

మిగతా 2లో

# కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- జిల్లా కలెక్టర్ విజయేందర బోయి



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవనం (కలెక్టరేట్) లోని వివిధ ప్రభుత్వ శాఖల కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ బి.విజయేందిర బోయి అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని అన్ని జిల్లా కార్యాలయాలను జిల్లా కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా కార్యాలయాలలో అధికారులు, సిబ్బంది వారికి కేటాయించిన గదులు, వసతులు, తదితర వివరాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. మొదటి, రెండవ ఫ్లోర్‌లలో, గ్రౌండ్ ఫ్లోర్‌లో గల ప్రభుత్వ శాఖల కార్యాలయాలు, కలెక్టరేట్ సెక్షన్ విభాగాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. అన్ని కార్యాలయాలలో అనవసరంగా ఉన్న సామాగ్రిని వెంటనే

మిగతా 2లో

## ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలి

(మొదటిపేజీ తరువాయి)



అన్ని రకాల విద్యాసంస్థలు ఉన్నాయి, కానీ, ఒక్క వెటర్నరీ కి సంబంధించి ఎలాంటి విద్యా సంస్థ లేదు కాబట్టి వెటర్నరీ కాలేజీ తెచ్చేందుకు కృషి చేస్తానని చెప్పారు. విద్యలో ఇంకా ఈ ప్రాంతాన్ని ఇంకా ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానన్నారు. ఈ రోజు ప్రభుత్వం టాటా గ్రూప్ తో ఒప్పందం చేసుకుని స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, అడ్వాన్సు టెక్నాలజీ సెంటర్స్ ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు చేస్తోందని, తద్వారా 30 లక్షల ఉంద్యోగాలను సృష్టించే ప్రయత్నం జరుగుతుందన్నారు. అన్నా హజారే వంటి వారి స్ఫూర్తి తో ఈ ప్రాంతంలో ఎన్నో మంచి కార్యక్రమాలు వీఐపీ సంస్థ చేపడుతుండడం ప్రశంసనీయమని అన్నారు.

- వీఐపీ సంస్థ ఎన్నో ఏళ్ళ నుంచి జిల్లా లో అనేక మంచి కార్యక్రమాలు నిర్వహింస్తోందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం విద్య కు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందన్నారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అద్భుతమైన ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని, అందుకు వారికి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం ఉంటుందని చెప్పారు. అన్ని దానాలలోకెల్లా విద్యాదానం గొప్పదని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎం నగేష్ అన్నారు. ఆ దిశగా వీఐపీ సంస్థ బాలిక విద్యను ప్రోత్సాహించడం ప్రశంసనీయం అన్నారు. భవిష్యత్ లో కూడా వీరు మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పద్మావతి, వీఐపీ సంస్థ ఈడి నాగేంద్ర స్వామి, డిఈఓ గోవింద రాజులు,మునిసిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, నాయకులు బి. కృష్ణ, కదిరే రాములు, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## నిర్ణీత సమయంలో పూర్తి చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

పిజెపి ద్వారా వర్షాకాలంలోవరద నీటిని ఎంత వరకు ఎత్తిపోతల పథకాలకు వాడుకునేందుకు అవకాశం ఉందని, ఈ ప్రాజెక్టు ద్వారా జిల్లాలో సాగవుతున్న ఆయకట్టు వివరాలను అధికారులు కలెక్టర్ కు వివరించారు. అలాగే జిల్లాలోని ఆయా ప్రాజెక్ట్ ల భోగోళిక మ్యాప్ ను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. గుర్రంగడ్డ గ్రామం వద్ద కృష్ణా నదిపై నిర్మిస్తున్న వంతెన పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో నీటి పారుదల శాఖ ఎస్ఈ శ్రీనివాసరావు, ఈఈలు రహీముద్దీన్, వెంకటేశ్వరరావు, జుబేర్ అహ్మద్, విజయ్ కుమార్ రెడ్డి, డీఈలు, తదితరులు పాల్గొన్నారు.

## కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)



తీసివేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్ రావు, డి.ఆర్.ఓ కె.వి.వి రవి కుమార్, కలెక్టరేట్ ఏవో శంకర్, తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం

**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం బుద్ధారం జాంప్లా నాయక్ తాండాకు చెందిన ఆంగోత్ సుష్మ మృతి చెందడంతో ఆ కుటుంబానికి వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి 5000 రూపాయలు పంపించగా ఆ రూపాయలను కాంగ్రెస్ నాయకులు అందజేశారు గ్రామానికి చెందిన సుష్మ మృతి చెందడంతో ఈ విషయాన్ని తెలుసుకున్న ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్య శిలా రెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి మానవతా దృక్పథంతో రూపాయలను పంపించగా గ్రామ కాంగ్రెస్ నాయకులు అందజేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జాంప్లా నాయక్ తదితరులున్నారు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం కృషి

### - సర్కారు బడుల్లో చదువుకుని ఈ స్థాయికి ఎదిగా - ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి





**చిన్నచింతకుంట మేజర్న్యూస్:** విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని విద్యార్థులు గుర్తించుకోవాలని స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు దుస్తులను జడ్పీ చైర్ పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి తో కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్య వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించిందని ఆ దిశగా పనిచేస్తున్నామన్నారు.గత ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనను పట్టించుకోలేదని ఆయన విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం పాఠశాలలు తెరవకముందే మౌలిక వసతులు కల్పనకు ప్రత్యేక నిధులు కేటాయించి పనులు కూడా పూర్తి చేశామన్నారు.ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా వసతులు కల్పించామన్నారు.ప్రతి గ్రామంలో విద్యాశాఖ అధికారులు బడిబాట కింద విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాలు ఏర్పాటు చేసి బడి మారిన విద్యార్థులను బడిలో చేర్పించే బాధ్యతను తీసుకోవాలని ఆయన సూచించారు.అమ్మ ఆదర్శ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించి రాబోయే రోజుల్లో విద్యపై ప్రత్యేక దృష్టి సారిస్తామని ఆయన తెలిపారు.నేను కూడా ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ఈ స్థాయికి ఎదిగానని ఎమ్మెల్యే తెలిపారు.ప్రైవేట్ పాఠశాలలు దీటుగా ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసి ఉన్నతంగా చదివిన ఉపాధ్యాయులచే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని జెడ్పీ చైర్ పర్సన్ తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులు, ఉపాధ్యాయులు చెప్పే పాఠ్యాంశాలను ఏకాగ్రతతో చదువుకున్నప్పుడే ఉన్నతంగా ఎదిగి గ్రామానికి, మండలానికి పేరు తీసుకొస్తారన్నారు.ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఎమ్మెల్యే పాఠ్యపుస్తకలను అందజేశారు.317 జీవో సవరణ చేపట్టేలా చూడాలని ఉపాధ్యాయులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు.అనంతరం జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణ బయట కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత రాహుల్ గాంధీ జన్మదినము సందర్భంగా ఎమ్మెల్యే జడ్పీ చైర్మన్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో విండో చైర్మన్ సురేందర్ రెడ్డి , తహసిల్దార్ కృష్ణయ్య, ఎంపీడీవో సుధాకర్ రెడ్డి, ఎంఈఓ లక్ష్మణ్ సింగ్, మండల కోఆప్షన్ సభ్యులు మహమూద్. పి ఆర్ ఏ ఈ కురుమూర్తి, జిహెచ్ఎం మాధవి, నాయకులు వెంకటేష్, ప్రతాపరెడ్డి, ప్రదీప్ రెడ్డి ,ధనుంజయ, కథలప్ప, దామోదర్ ,రంజిత్ కుమార్ రెడ్డి, గంజి బాలరాజ్ ,గోవర్ధన్ రెడ్డి , గూడూరు శేఖర్, సురేష్ ,ప్రతాప్, శేఖర్, డి వెంకటన్న పిలోగు శ్యాంసోన్ ,జయరాజ్, ఎస్ అశోక్ ఎల్ ఎం రాజు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## కోటి లింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రారంభమైన వార్షిక బ్రహ్మోత్సవాలు

### - కిల్లర్ మఠాధిపతులతో ప్రవచనాలు

### - మహిమాన్విత సామూహిక హెూమాలు నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉంది





**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కొత్తకోట మండలం కానాయపల్లి స్టేజీ దగ్గర వెలిసిన శ్రీ కోటి లింగేశ్వర స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు సంకల్పసిద్ధి కాలభైరవ, పాషుపత హెూమాలు శ్రీశ్రీశ్రీ రాయచూరు కిల్లర్ బృహన్మఠదీశ్వరులు 108 సావిర దేవర సంస్థాన మఠాధిపతుల ఆధ్వర్యంలో వీరశైవ మహేశ్వర వేదపండితులతో కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున హాజరై తమ స్వహస్తాలతో హెూమాలలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి రుమాళ్ల శేఖర్, గౌరవ అధ్యక్షులు మల్లికార్జున స్వామి, ఆలయ నిర్వాహకులు రుమాళ్ల విశ్వనాథ్, రుమాళ్ల జగదీశ్వర్, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాధి రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి - రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్ .మోహన్ రావు





**మహబూబ్నగర్, మేజర్ న్యూస్:** సికిల్ సెల్ అనీమియా వ్యాధి వచ్చిన వారికి చికిత్సతో పాటుగా,వ్యాధి రాకుండా ఉండేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్ రావు అన్నారు. ప్రపంచ సికిల్ సెల్ అనీమియా నిర్మూలన దినోత్సవ కార్యక్రమం సందర్భంగా బుధవారం జిల్లా కేంద్రంలోని బంజారా భవన్ నందు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి చత్రు నాయక్ అధ్యక్షతన అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్. మోహన్ రావు , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కృష్ణ లు పాల్గొన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్ రావు మాట్లాడుతూ వ్యాధి రాకుండా ఉండాలంటే ముందు జాగ్రత్తలుగా పొగ తాగడం గాని తంబాకు వేసుకోవడం కానీ మత్తు పదార్థాలు తీసుకోకుండా రక్తహీనతను అధిగమించడానికి కావలసిన ఆకుకూరలు కూరగాయలు పండ్లు వంటివి తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ( పి వి టీ జి ) కార్యక్రమాల ద్వారా 1441 మంది చెంచు వాళ్లను గుర్తించడం జరిగినదని, వీరిలో 40 సంవత్సరముల లోపు ఉన్న 640 మందికి ఈ సికిల్ సెల్ అనీమియా కు సంబంధించిన రక్తపరీక్షలు చేయడం జరిగినది ఇందులో నలుగురికి క్యారియర్ గా ఉన్నట్లు నిర్ధారించడం జరిగిందని, మిగతా గిరిజనులకు ఈ వ్యాధి రాకుండా ఉండడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.కృష్ణ మాట్లాడుతూ ఈ వ్యాధి వచ్చిన వారు, వ్యాధి వచ్చిన వాళ్ళని వివాహం చేసుకుంటే భవిష్యత్తులో పుట్టబోయే పిల్లలకు కూడా ఈ వ్యాధి వచ్చే అవకాశం ఉంది. అదేవిధంగా వ్యాధి వచ్చిన వాళ్ళు వ్యాధి రాని వాళ్ళని వివాహం చేసుకుంటే 50 శాతం పిల్లలకి వ్యాధి వచ్చే అవకాశాలు కలవు కావున వీటిపై అవగాహన పెంచుకొని జాగ్రత్తగా ఉండాలని సూచించారు ఈ సందర్భంగా చత్రు నాయక్ ప్రభుత్వం గిరిజనుల కోసం ఎన్నో మంచి మంచి పథకాలు కార్యక్రమాలు తీసుకుందని వీటినంత సద్వినియోగం చేసుకొని ఎదగాలని సూచించారు ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సంధ్యా కిరణ్మయి గారు డాక్టర్ భాస్కర్ నాయక్, డాక్టర్ రఫీ, డాక్టర్ తిరుపతిరావు, ఈ కార్యక్రమం పరిశీలన కొరకు శ్రీమతి సునీత అదేవిధంగా వివిధ గ్రామాల నుంచి గిరిజన ప్రజలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# గర్భిణీలకు పౌష్టికాహారం అందించాలి

## - అంగన్వాడీ కేంద్రాలను 20 లక్షల వ్యయంతో నిర్మిస్తాం

## - ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** ప్రతి అంగన్వాడీ కేంద్రానికి ప్రభుత్వ బిల్డింగులను 20 లక్షల వ్యయంతో నిర్మిస్తామని, అంగన్వాడీ కేంద్రాలలో గర్భిణీయులకు పౌష్టికాహారం అందించాలని, డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు బుధవారం అచ్చంపేట పట్టణంలోని బాలసదన్ లో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంగన్వాడీ టీచర్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ను సిడిపిఓ ధమాయంతి అంగన్వాడీ టీచర్లు, ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణను శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ గర్భిణీలకు అంగన్వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం అందించాలని ప్రతి 3 నెలలకు ఓసారి ప్రభుత్వాసుపత్రిలో పరీక్షలు నిర్వహించాలని అన్నారు అంగన్వాడి టీచర్లు కేంద్రాల్లో బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, ఆయాలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, పట్టణ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



**వంగూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో బుధవారం కల్యాణ లక్ష్మిచెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్పిటిసి కెవిఎన్ రెడ్డి విచ్చేసి సంబంధిత రెవెన్యూ అధికారులతో కలిసి లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. అనంతరం ఆయన ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ బడి పాట కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు నోటుబుక్కులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జడ్పిటిసి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం లో విద్య వైద్యానికి పెద్దపీట వేస్తున్నట్లు ఆయన తెలిపారు. పాఠశాల కావలసిన మౌలిక వసతులు ఏర్పాటుకు తన వంతు సహకారాన్ని అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ వెంకటరమణ జూనియర్ అసిస్టెంట్ సంతోష్ పాఠశాలప్రధానోపాధ్యాయులు మురళి మనోహర్ ఉపాధ్యాయులు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పండిత్ రావు ఎంపిటిసి రమేష్ గౌడ్ కడారి వెంకటయ్య మధుకర్ రెడ్డి పర్వతాలు తిరుమలయ్య జంగయ్య కృష్ణ గఫూర్ గువ్వ శివ శంకర్ జనార్ధన్ శ్రీశైలంఅక్కి మురళి తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ఉన్నవారికి అండగా పోతురాజు శంకరమ్మ ట్రస్ట్



**ఎర్రవల్లి మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా అనారోగ్య కారణంగా కర్నూల్ హాస్పిటల్ చికిత్స పొందుతున్న, తెలుగు మద్దిలేటి కి, కాలు సెప్టిక్ అయినందున తీసివేయడం జరిగింది. మరియుబట్లదిన్నె గ్రామావారిని పరామర్శించినా పోతురాజు శంకరమ్మ సేవాదళం ట్రస్ట్ చైర్మన్ సోమనాద్రి అనారోగ్యంతో బాధపడుతున్న వారి యోగక్షేమాలను డాక్టర్లతో సంప్రదించి మాట్లాడిమెరుగైన వైద్యం అందించాలన్నారు కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఆర్థిక సహాయం అందించారు.వీరి వెంట, కె బీచుపల్లి,జాకీర్ పాష, యాక్తపురం బజరన్నా,ఈ తిమ్మప్ప గౌడ్,కమ్మరి కృష్ణయ్య,పి పెద్ద సవరన్నా, పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా సౌత్ జోన్ టోర్నమెంట్స్‌లో పాల్గొన్న ఎన్టీఆర్ కళాశాల విద్యార్థులు



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** స్థానిక ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినిలు గత నెలలో జాతీయ స్థాయిలో జరిగిన ఆల్ ఇండియా సౌత్ జోన్ టోర్నమెంట్స్ లో ఆర్చరీ, కోకో, మరియు వాలీబాల్ పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ డాక్టర్ ఎం విజయ్ కుమార్ మరియు అధ్యాపక బృందం అభినందిస్తూ బుధవారం ప్రశంసా పత్రాలను అందజేశారు.కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, మనిషి జీవితానికి మంచి ప్రమాణాలు కావాలంటే క్రీడారంగంలో ముందుండాలని ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని గడిపేందుకు క్రీడారంగం ప్రముఖ పాత్ర వహిస్తుందని జీవితంలో సక్సెస్ కావడానికి క్రీడారంగం ముఖ్యమైనదని తెలియజేస్తూ గేమ్స్ మరియు స్పోర్ట్స్ అనేవి ప్రత్యేకంగా చూడకుండా మన దిన చర్యలో భాగంగా ఉండాలని హార్డ్ వర్క్ వెపన్ అయితే విజయం మీ బానిస అవుతుందని తెలుపుతూ క్రీడాకోటాలో కూడా ఉద్యోగ అవకాశాలను పొందగోరే మార్గాలను వివరించారు. రాబోయే రోజుల్లో కళాశాల విద్యార్థుల్లోని క్రీడా నైపుణ్యాలను వెలికి తీసేందుకు కోచ్లను ఏర్పాటు చేసి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో తర్ఫీదునిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా పాలమూరు యూనివర్సిటీ ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాస్ కళాశాలకు విచ్చేసిన సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మరియు అధ్యాపక బృందం ఫిజికల్ డైరెక్టర్ ను సన్మానించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ యూనివర్సిటీ టోర్నమెంట్స్ లో చూపిన విద్యార్థులను అభినందిస్తూ చదువు మరొకవైపు క్రీడలకు సమ ప్రాధాన్యం ఇస్తూ ఉన్నత భవిష్యత్తుకై బాటలు వేసుకుంటున్న ఎన్టీఆర్ కళాశాల విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, గేమ్స్ మరియు స్పోర్ట్స్ అనేవి వివిధ భౌతిక మరియు వ్యూహాత్మక సవాళ్లు శారీరక కార్యకలాపాలు సంబంధం కలిగి ఉంటాయి అంటూ రాబోయే రోజుల్లో రాష్ట్ర జాతీయ అంతర్జాతీయ స్థాయిలోని క్రీడలలో పాల్గొని పథకాలు సాధించి కళాశాలకు మంచి పేరు తీసుకువస్తారని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీపాద గంగాధర్, అకాడమిక్ కోఆర్డినేటర్ ఆర్ లావణ్య, ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ టి విజయలక్ష్మి, సురయ్యు జబిన్, సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

# కార్మిక సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాడుదాం : సీఐటీయూ




**పాలమూరు మేజర్‌న్యూస్:** కార్మిక హక్కులు, సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాడుదామని సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు దీప్లానాయక్, ఎన్.కురుమూర్తి అన్నారు. బుధవారం ఆ సంఘం జిల్లా కార్యాలయంలో జరిగిన సిఐటియు జిల్లా జనరల్‌బాడీ సమావేశంలో వారు మాట్లాడారు. ఎన్నో హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలన్నారు. రెక్కడి తేగానే డొక్కాడని గ్రామపంచాయతీ కార్మికులకు ఎనిమిది నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. వివో, ఫీల్డ్ అసిస్టెంట్ లకు పని భారం పెంచిందని,అంగన్వాడి, ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించడం లేదన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం స్కీమ్ వర్కర్ల వేతనాలు పెంచుతామని ఉద్యోగ భద్రత కల్పిస్తామని ప్రభుత్వ హామీని నిలుపుకో పోతే ఉధృత ఆందోళన చేపట్టాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు .భవన నిర్మాణ కార్మికులకు లేబర్ కార్డులు ఇవ్వడంలో అధికారుల నిర్లక్ష్యం తగ ద న్నారు. మున్సిపల్ కార్మికుల వేతనాలు 26 వేలకు పెంచాలని, అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర చట్టం రూపొందించాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా సీనియర్ నాయకులు కిల్లే గోపాల్, వేణుగోపాల్ ,రాజ్కుమార్ ,గోనెల రాములు, వరదగాలన్న, చంద్రకాంత్, వసి యా బేగం, నారాయణ గౌడ్, వెంకటేష్ గౌడ్ ,పడాల వెంకటయ్య, బాలనాగయ్య, వెంకటేష్, ఎర్ర నరసింహ ,సాగర్, కృష్ణ ,నాగమణి, నారాయణ పాల్గొన్నారు.

# గ్రామ సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలి : ఎంపీడీవో వెంకట్రాములు





**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** గ్రామ సమస్యలు ఎప్పటికప్పుడు తెలుసు కొని పరిష్కరించాలని ఎంపిడిఓ వెంకట్రాములు పంచాయతీ కార్య దర్శికి సూచించారు. బుధవారం మండల పరిధిలోని ఎల్లికట్ట గ్రామా న్ని సందర్శించారు, ఈ సందర్భంగా గ్రామంలోని ఓ ఇంటి సమస్య పై దరఖాస్తు రాగా స్థానిక కార్యదర్శి తో కలిసి విచారణ చేశారు, అదేవిధంగా గ్రామపంచాయతీలోని రికార్డులు పరిశీలించారు, అనంతరం ఆశ కార్యకర్తల తో కలసి" సికిల్ సెల్ అనీమియా " రక్తహీనత పై అవగాహన కలిగించారు, అదేవిధంగా గ్రామంలోని మొక్కల కొరకు తీసిన గుంతలను పరిశీలించి పలు సూచనలు సలహాలు ఇచ్చారు, ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ వర్షాకాలం సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండేందుకు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు, గ్రామంలో పారిశుద్ధ్య పనులపై నిర్లక్ష్యం చేయరాదన్నారు, ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి తో పాటు గ్రామ పంచాయతీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# కార్మికులకు పెండింగ్‌లో ఉన్న గౌరవేతనం, గుడ్ల బిల్లులు వెంటనే విడుదల చేయాలి

## - సిఐటియు జిల్లా కార్యదర్శి బాల్ రామ్



**మాగనూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయం నందు బుధవారము సిఐటియు నాయకులు మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ లో ఉన్న వేతనాలు విడుదల చేయాలని తాహశీల్దార్ సతీష్ కుమార్ కు వినతి పత్రం ఇచ్చారు. అనంతరం సిఐటియు జిల్లా కార్యదర్శి బాల్‌రామ్ జిల్లా నాయకులు పుంజనూరు ఆంజనేయులు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మికులకు ఇచ్చే గౌరవ వేతనం విద్యార్థులకు ఇచ్చే మెనూ చార్జీలు పెండింగ్లో ఉన్నాయని సంవత్సరాల తరబడి బిల్లులు రాకపోవడంతో అప్పులు చేసి ప్రభుత్వానికి ఎదురు పెట్టుబడి పెట్టి వంట చేసి పెడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. దీనితో కార్మికులు అప్పుల పాలు అవుతున్నారు. తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రాష్ట్ర మంతటా గృహ లక్ష్మి పథకం పేరుతో గ్యాస్ సిలిండర్.రు 500 /-లకే ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించి అమలు శ్రీకారం చుట్టింది మధ్యాహ్న భోజన పథకం నిర్వహణకు అవసరమైయినా గ్యాస్ ను సబ్సిడీ కి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు రూ 10.000/-ల వేతనం అమలు చెయ్యాలని అన్నారు. కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే ఈ నెల 24 వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టర్ కార్యాలయల ముందు ధర్నా చేస్తా మని హెచ్చరించారు. 24 న నారాయణపేట జిల్లా కలెక్టరేట్ ముందు చేపట్టిన ధర్నా కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మధ్యాహ్న బోజన కార్మిక సంఘం జిల్లా నాయకులు బాబు మంగమ్మ స్వర్ణలత నర్మదా ఉమాదేవి గంగమ్మ శాంతమ్మ తహేర సులోచనమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పాడి రైతులకు అవగాహన సదస్సు



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట మండలంలోని హాజీపూర్ గ్రామంలో మంగళవారం హెరిటేజ్ డైరీ ఆధ్వర్యంలో జోనల్ ప్రతినిధి సత్యనారాయణ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెరిటేజ్ డైరీ కి పాలు పోసే పాడి రైతులకు సకాలంలో బిల్లులు చెల్లిస్తూ గిట్టుబాటు ధర కల్పించడం, జరుగుతుందని, పాడి రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించడం, జరుగుతుందని పాడి రైతులకు సబ్సిడీపై దాన ఇవ్వడం, సామాజిక భద్రత కల్పించడం, పాడి గేదెలకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తూ భద్రత భరోసా ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రీజనల్ ప్రతినిధి కేబీ నర్సింగరావు మరియు ఏరియా మేనేజర్ వెంకటేష్, మేనేజర్ భూపాల్, ఖాసీం, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల్లో "ఫీజుల నియంత్రణ" చట్టాన్ని అమలుపర్చాలి

### - బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు డేగ అనిల్ కుమార్



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రైవేట్,కార్పొరేట్ పాఠశాలల్లో 25శాతం పేద విద్యార్థులకు విద్యనందించాలని.రాష్టంలో ప్రైవేట్ పాఠశాలల్లో విచ్చలవిడిగా నిబంధనలకు విరుద్ధంగా యూనిఫాం, పాఠ్యపుస్తకాల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి "వేల రూపాయలను" తీసుకుంటు న్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అనిల్ కుమార్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ గుర్తింపు లేని పాఠశాలలు ఏర్పాటు చేస్తున్నా అధికారులు "చోద్యం"చూస్తున్నారని.విద్యాహక్కు చట్టం ప్రకారం 25శాతం పేద,మధ్య తరగతి విద్యార్థులకు సీట్లు కేటాయించాలని నిబంధనలు ఉన్నప్పటికీ వాటిని ఎక్కడా అమలుపర్చడం లేదని.అమలుపర్చని పాఠశాలలపై చర్యలు తీసుకుంటూ రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఎం.ఈ.వో పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఫిట్ నెస్ లేని స్కూల్ బస్సులను సీజ్ చేయాలని అన్నారు. అదేవిధంగా జర్నలిస్టుల మొక్క పిల్లలకి పూర్తి రాయితీతో కూడిన విద్యను అందించాలని అన్నారు అదేవిధంగా నిట్ పరీక్ష ను రద్దు చేసి మళ్ళీ పరీక్ష నిర్వహించి విద్యార్థులకు న్యాయం చేయాలని అన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం



**మిడ్జిన్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని లింబ్య తండా కు చెందిన నేనావత్ హనుమంతు 30 క్రిమిసంహారక మందు తాగి మరణించడం జరిగింది విషయం తెలుసుకున్న బిజెపి నాయకులు మృతునికి సంతాపము తెలియజేశారు అనంతరం మృతుని భార్య పద్మకు 5000 రూపాయలు ఆర్థిక సాయాన్ని అందించారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు శంకర్ గోపి గోవింద్ గణేష్ గోపాల్ రాము తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఏకరూప దుస్తువులు పంపిణీ



**వెల్దండ :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం ప్రభుత్వం ద్వారా వచ్చిన ఏకరూప దుస్తులను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం సుగుణ చేతుల మీదుగా విద్యార్థులకు దుస్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విజయ. లావణ్య. వాసుదేవ్. లక్ష్మి. సుహాసిని. హరిత తదితరులు ఉన్నారు.

# యువత అగ్నివీర్‌ను సద్వినియోగం చేసుకోవాలి

## - వాయుసేన రిసోర్స్ పర్సన్, కల్నల్ వి.సందీప్





**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** దేశ రక్షణతో పాటు మంచి కెరీర్ సాధించడానికి యువత అగ్నివీర్ ను సద్వినియోగం చేసుకోవాలని వాయుసేన రిసోర్స్ పర్సన్, కల్నల్ వి. సందీప్ పిలుపునిచ్చారు.బుధవారం ఉదయం వనపర్తి జిల్లాలోని బాలుర డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో హాల్లో ప్రిన్సిపాల్ ఎన్.శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన అగ్నీవీర్ అవగాహన సదస్సులో కల్నల్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు అగ్నీవీర్ పై పూర్తి అవగాహన కల్పించి సందేహాలను నివృత్తి చేశారు. 17 నుంచి 21 సంవత్సరాల వయస్సు కలిగిన యువతి యువకులు అగ్నీవీర్ లో చేరి దేశ రక్షణలో తమవంతు పాత్ర పోషించడమే కాకుండా ఉపాధి పొందవచ్చు అన్నారు. అగ్నివిర్ లో వాయుసేన, నేవి, ఆర్మీ అనే మూడు విభాగాలు ఉంటాయని తెలిపారు. ఎంపిక అయిన రోజు నుండి నెలకు రు. 30,000 జీతము ప్రారంభం అవుతుందని ఆరు నెలలు శిక్షణ పూర్తి అయ్యాక 3 సంవత్సరాల 6 నెలలు సర్వీస్ చేయాల్సి ఉంటుందన్నారు. అగ్నివీర్ లు సాయుధ దళంలో విశిష్టమైన ర్యాంకును కలిగి ఉంటారని, 4 సంవత్సరాల వ్యవధి పూర్తి అయిన తర్వాత ఇతర రంగాలలో ఉపాధికోసం క్రమశిక్షణ, చైతన్యవంతమైన, ప్రేరేపిత మరియు నైపుణ్యం కలిగిన వర్క్ ఫోర్స్ గా సమాజానికి తిరిగి వెళతారని తెలిపారు. 4 సంవత్సరాల తర్వాత అగ్నివీర్‌లకు రూ. 11.71 లక్షల సేవానిధి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. దేశంలో ప్రతి ఒక్కరూ దేశరక్షణలో సైనికులుగా కొంత కాలం సేవలు అందించేందుకు , పటిష్టమైన దేశభద్రత కొరకు అగ్నివీర్ ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్. శ్రీనివాస్, జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ ఆఫీసర్ సుధీర్ రెడ్డి , ఎన్.ఎస్.ఎస్. అధికారి ధాం సింగ్, లెక్చరర్ ఉమా, ఇతర లెక్షరర్లు, ఎన్.సి.సి. క్యాడేట్, విద్యార్థులు పాల్గొన్నారు.

# పి.టీ.జి. స్కూల్ విద్యర్థుల చే సికెల్ సెల్ వ్యాధి అవగాహన ర్యాలీ



**అమ్రాబాద్ మండలం మేజర్ న్యూస్ :** ప్రపంచ సికెల్ సెల్ వ్యాధి దినోత్సవం సందర్భంగా బుధవారం నాడు మన్ననుర్ పి.టీ.జి స్కూల్ విద్యార్థులు అంబేద్కర్ చౌరస్తా వరకు ప్లకార్డులు ప్రదర్శిస్తూ ర్యాలి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ నిమ్మల పద్మావతి మాట్లాడుతూ రక్తహీనత వల్ల పౌష్టికాహార లోపం తదితర లోపాల వల్ల సికేల్ సెల్ వ్యాధి రావడానికి ఆస్కారం ఉంటుందని అన్నారు. కావున సికెల్ సెల్ వ్యాధి రాకముందే దాని యొక్క నివారణ చర్యలు తీసుకోవాలని కోరారు. వ్యాధి వ్యాధి రావడానికి గల కారణాలను మరియు నివారణ చర్యల గురించి అవగాహన కల్పించారు. అంతకుముందు పి.టీ.జి.స్కూల్ లో మన్ననుర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సుధాకర్, డాక్టర్ జాన్సన్ మరియు ఆరోగ్య శాఖ సిబ్బంది ధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది గీత, రాజేశ్వరి, హుస్సేనమ్మ, మహేష్ శ్రీనివాస్ మధన్ మోహన్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాల పుస్తకాల ధరలను, ఫీజులను నియంత్రించాలి

## - తెలంగాణ జన సమితి పార్టీ జిల్లా అధ్యక్షులు యం.ఏ ఖాదర్ పాష



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** 1వ తరగతి చదువుతున్న విద్యార్థి పుస్తకాలే 4 వేల రూపాయలు ఉంటే 10 వ తరగతి చదువుకునే విద్యార్థుల పుస్తకాలు ఏ స్థాయి ధరలో ఉంటాయో అర్థం కావడం లేదని, టీజేఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు యం0ఏ ఖాదర్ పాష తీవ్ర స్థాయి లో ఆవేదన వ్యక్తం చేశారు. వనపర్తి జిల్లాలో ప్రైవేటు పాఠశాలలు పుస్తకాల పేరు మీద విచ్చల విడిగా రూపాయలు దోచుకుంటున్నాయని ఆయన అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.... పాఠశాల ఫీజులే గగనాన్ని అంటుకుంటున్నాయని , అదే విధంగా మధ్యతరగతి వారికి అందనంత దూరంలో ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విద్యశాఖ అధికారుల ఆదేశాలను కూడా ప్రైవేటు పాఠశాలలు పట్టించుకోవడం లేదని ఆయన స్పష్టం చేశారు. ఇటీవల బాధ్యతలు స్వీకరించిన నూతన కలెక్టర్ ప్రైవేటు పాఠశాలలో అధిక ఫీజులు, పుస్తకాల ధరలపై దృష్టి సారించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు . దీని పై త్వరలోనే తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక లేఖ రాస్తానని ఆయన అన్నారు.

# కొత్త చట్టాలపై పోలీసులకు అవగాహన సదస్సు





**నారాయణపేట టౌన్, మేజర్ న్యూస్:** జులై ఒకటి నుండి కొత్త చట్టాల అమలులో భాగంగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు డిసిఆర్బి డీఎస్పీ మహేష్ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా పరిధిలోని పోలీస్ అధికారులు సిబ్బందికి నూతన చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరుగింది. ఈ సందర్భంగా డిఎస్పీ మహేష్, నారాయణపేట సిఐ శివశంకర్ లు మాట్లాడుతూ... ప్రభుత్వం నిర్ణయం మేరకు కొత్త చట్టాలపై ప్రతి ఒక్క పోలీస్ అధికారి సిబ్బంది అవగాహన కలిగి ఉండాలని అన్నారు. కొత్త చట్టాలైన భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధినీయం-2023 ఈ నూతన చట్టాలపై పూర్తిగా అవగాహన కలిగి ఉన్నప్పుడే సమర్థవంతంగా విధులు నిర్వర్తించగలమని, కొత్త చట్టలపై అవగాహన రావాలంటే నేర్చుకోవాలనే తపన మనలో ఉన్నప్పుడే సాధ్యమవుతుందని అధికారులు తెలిపారు. నూతన చట్టాలపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉన్నప్పుడే ప్రజలకు సరైన న్యాయం అందించి, నేరస్తులకు శిక్షలు వేయించగలమని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో కోస్గి సీఐ సోమ నర్సయ్య, ఎస్సై వెంకటేశ్వర్లు, ఏఎస్ఐ లు, హెచ్ సిలు, కానిస్టేబుల్ లు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం కార్యక్రమం

### - జిల్లా ఇమ్యూనైజేషన్ అదికారిచే అవగాహన ర్యాలీ



**నారాయణపేట టౌన్,మేజర్ న్యూస్:** బుధవారం రోజు జాతీయ నులిపురుగుల నిర్మూలన దినం అవగాహన ర్యాలి కార్యక్రమాన్ని నారాయణ పేట జిల్లా కేంద్రముల స్థానిక. ఆర్డీవో కార్యాలయం నందు గౌరవ డాక్టర్ శైలజ, డిఎంఎ హెచ్ఓ డా. మదన్ , బాలాజీరావ్ జిల్లా ఇమ్యూనైజేషన్ అదికారి జెంగా ఊపి కార్యక్రమాన్ని ప్రారంబించారు. ఇట్టి ర్యాలీ కార్యక్రమము స్థానిక ఆర్డీవో కార్యాలయం నుండి పాత బస్టాండ్ కూడాలి వరకు కొనసాగింది. జాతీయ నులిపురుగుల నిర్మూలన దినం జూన్ 20న, ఏంఓపి ఓపి డే జూన్ 27న ఉంటుందని డాక్టర్ శైలజ, డిఎంసిహెచ్ఓ మదన్ తెలిపారు. జిల్లాలో 1సం" నుండి 19సం?ల వరకు ఉన్న పిల్లల సంఖ్య 1,50,196 మంది ఉన్నారని తెలిపారు. అట్టి వయసు గల పిల్లలందరికి ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ఆల్బెండజోల్ మాత్రలు మింగిస్తారని తెలిపారు. ఇట్టి కార్యక్రమములో డా.సాయిరాం, పిఓటిబి లేప్రోసి డా.రాఘవేందర్ రెడ్డి, జి.గోవిందరాజు, అశోక్ కుమార్, బిక్షపతి, డా.నరసింహారావు, యుపిహెచ్ సి, నారాయణ పేట ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొని ర్యాలిని విజయవంతం చేశారు.

## బాధితుడిని పరామర్శించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మహబూబ్‌నగర్‌లోనీ కార్తీక్ న్యూరో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అంకూర్ గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్ రెడ్డిని బుధవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పరామర్శించారు. అంకూర్ గ్రామం నుంచి వనపర్తికి మోటార్ సైకిల్ పై వెళ్తున్న వెంకటేశ్వర్ రెడ్డి మోటార్ సైకిల్ కు కుక్క అడ్డు తగలడంతో కింద పడిపోయాడు. ఈ ప్రమాదంలో ఆయనకు కుడి కాలు విరిగిపోయింది. దాంతో ఆయనను మెరుగైన చికిత్స నిమిత్తం మహబూబ్ నగర్ కార్తీక్ న్యూరో ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఆసుపత్రికి చేరుకొని బాధితుడు వెంకటేశ్వరరెడ్డిని పరామర్శించి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.బాధితునికి మెరుగైన చికిత్స అందించాలని ఎమ్మెల్యే వైద్యులకు సూచించారు. ఆయన వెంట వెల్టూరు తాజా మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, జయపాల్ రెడ్డి, నాయకులు తదితరులు ఉన్నారు.

## జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు ఘన సన్మానం



**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** వనపర్తి రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతనంగా జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ఆదర్శ్ సురభి కి బుధవారం శుభాకాంక్షలు తెలిపి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్‌తో వారు సమావేశమై పలు అంశాలను చర్చించారు. రైస్ మిల్లర్లు ఎదుర్కొంటున్న సమస్యలను కలెక్టర్ దృష్టికి తెచ్చిన వారు తమకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం జాయింట్ కలెక్టర్ నగేష్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు తీనేటి శేఖర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి విశ్వనాథం వెంకటరమణ, కోశాధికారి పల్లెర్ల జగన్, మాజీ జిల్లా అధ్యక్షులు పులిమామిడి రమేష్ శెట్టి, మాజీ ఉపాధ్యక్షులు ఎచ్చం పరమేశ్వర్ , కట్ట సుబ్బయ్య, అంగడి నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

# పరస్పర సహకారంతో వనపర్తి జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేద్దాం

### - ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి అందిద్దాం

### - కలెక్టర్ ఆదర్శ్ సురభిని కలిసి సన్మానించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి





**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** వనపర్తి జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు పరస్పర సహకారంతో ముందుకెళ్దామని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి చేరే విధంగా కలిసికట్టుగా పనిచేద్దామని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పిలుపునిచ్చారు. కలెక్టర్ల బదిలీలలో భాగంగా వనపర్తి జిల్లాలో పని చేసిన తేజస్ నందలాల్ పవార్ సూర్యాపేట జిల్లాకు బదిలీ కాగా, వనపర్తి జిల్లా కలెక్టర్‌గా ఆదర్శ్ సురభి ఆదివారం బాధ్యతలు చేపట్టారు . బుధవారం మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, ఎంపీపీ కిచ్చారెడ్డి తదితర ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే మేఘారెడ్డి కలెక్టర్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు.వనపర్తి నియోజకవర్గంలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్‌తో ఎమ్మెల్యే చర్చించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జాయింట్ కలెక్టర్ నగేష్, ఎంపీపీ కిచ్చారెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, కాంగ్రెస్ నాయకులు లక్కాకుల సతీష్, పగిడాల శ్రీనివాస్ రెడ్డి, సత్యశీలారెడ్డి, బొంబాయి మన్యంకొండ, తదితరులు పాల్గొన్నారు.

# సికిల్ సెల్ వ్యాధి అనేది జన్యుపరమైన రుగ్మత







**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** వరల్డ్ సికెల్ సెల్ అనీమియా అవేర్నెస్ డే సందర్భంగా జిల్లా పరిషత్ బాలుర పాఠశాల లో ఏర్పాటు చేసిన అవేర్నెస్ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ సీతారామరావు, జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డా కె సుధాకర్ లాల్ సికెల్ సెల్ అవగాహన కర పత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ సీతారామరావు మాట్లాడుతూ దీని ద్వారా ఆరోగ్యకరమైన ఎర్ర రక్త కణాల కొరత ఏర్పడుతుందని కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా సికిల్ సెల్ అనీమియాను నిర్మూలించడానికి ఎంతగానో కృషిచేస్తున్నాయని దానిలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలోని ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, ఖమ్మం, నిర్మల్ కుమ్రంభీం ఆసిఫాబాద్, నాగర్కర్నూల్, ములుగు, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, వికారాబాద్, నల్గొండ, మహబూబ్నగర్, రంగారెడ్డి మొదలగు 14 జిల్లాలలో సికిల్ సెల్ ఎలిమినేషన్ మిషన్ కార్యక్రమం కొనసాగుతున్నాయని తెలిపారు. ఆదివాసీ సముదాయాలకు చెందిన ప్రజల జీవితాలకు భద్రత కల్పించి సికిల్ సెల్ అనీమియా నుండి విముక్తితో పాటు ఈ వ్యాధి బారిపడిన 2.5 లక్షల మంది పిల్లలు, కుటుంబాల జీవితాలను రక్షించాలని సంకల్పించారు. సికిల్ సెల్ వ్యాధి, ముఖ్యంగా గిరిజన జనాభాలో ఎదురవుతున్న ఆరోగ్య సవాళ్లను పరిష్కరించడం ఈ మిషన్ యొక్క ముఖ్య లక్ష్మని ప్రజారోగ్య సమస్యగా ఉన్న ఈ సికిల్ సెల్ వ్యాధిని 2047 నాటికి పూర్తిగా తొలగించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలలో ఈ ప్రయోగం ఒక కీలక మైలురాయిగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా కె. సుధాకర్ లాల్ మాట్లాడుతూ.. మన జిల్లాలో సికిల్ సేల్ అనీమియా పరీక్షల నిర్వహణ కొనసాగుతుందని, నేడు జిల్లా పరిషత్ బాలుర పాఠశాల లోని విద్యార్థులకు అవగాహన కల్పించి 50 మంది విద్యార్థులకు సికిల్ సేల్ పరీక్షలు నిర్వహించామని అందరికీ నెగెటివ్ వచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సికిల్ సేల్ అనీమియా స్పెషల్ ఆఫీసర్ బాలు నాయక్, ఐటిడిఏ పి.ఓ .కమలాకర్, డిప్యూటి డి.ఎమ్. ఎచ్ ఓ. డా. వెంకట్ దాస్, ప్రోగ్రామ్ అధికారులు డా.ప్రదీప్, డా.కృష్ణ మోహన్ డా. నారాయణ స్వామి, అసిస్టెంట్ మలేరియా అధికారి ఆర్ శ్రీనివాసులు, కేశవులు పాఠశాల హెడ్ మాస్టర్ లత తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల అఖండ హరినామ సంకీర్తనలో పాల్గొన్న తుప్పత్రల భజన భక్తాధులు





**ఐజ.మేజర్ న్యూస్ :** తిరుమలతిరుపతి దేవస్థాన నందు బుధవారం నాడు అఖండ హరినామ సంకీర్తన లో బాగంగా ఐజ మండలం తుప్పత్రాల గ్రామ మారుతి భజన భక్తాదులు బజనలో పాల్గొని వేంకటేశ్వర స్వామి ఆలయ సన్నిధిలో సంకీర్తనలు ఆలపించారు... తదనంతరం శ్రీ స్వామి వారి ధర్శనాల్లో పాల్గొని సకల లోక ప్రజానీకం శుకసంతోసాలు కలిగి, పాడిపంటలు మెండుగా పండి ప్రపంచ శాంతి నొలకొల్పాలని వేడుకొన్నామని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో మారుతి భజనమండలి అధ్యక్షులు కుర్వ వెంకట్రములు, సూర్య వెంకన్న గౌడ్, వడ్డే వెంకటన్న సూర్య అశోక్ గౌడ్ కుర్వ పరుష రాముడు రామాంజనేయులు గౌడ్, హనుమంతు, వెంకటేష్ పెద్ద అశోక్ గౌడ్ కుర్వ బీచంద్ర రాఘవేంద్ర గౌడ్ వీరేంద్ర విజయ్ గౌడ్ జనార్ధన్ విజయ్ గౌడ్ వీరేష్ హరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలు విక్రయం కన్నెత్తి చూడని విద్యాశాఖ అధికారులు







**గద్వాల మేజర్‌న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఇండో ఇంగ్లీష్ మీడియం స్కూలు బెటర్ లైఫ్ స్కూల్ ప్రవేట్ పాఠశాలలో యధా విధిగా పుస్తకాల అమ్ముతున్న జిల్లా విద్యాశాఖ అధికారి మండల విద్యాశాఖ అధికారి సమాచారం ఇచ్చి పాఠ్యపుస్తకాలను సీజ్ చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అలాగే పాఠశాలకు నోటీసులు పంపిస్తామని విద్యార్థి సంఘం నాయకులకు హామీ ఇవ్వడంతో విద్యార్థు సంఘం నాయకులు ఆందోళనను విరమించారు. పిడిఎస్‌యు హలీం పాషా టిఎన్ఎస్ఎఫ్ సుభాన్, యుఎస్ఎఫ్ఐ రంగస్వామి, ఎంఎస్ఎఫ్ కోల మహేష్, పిడిఎస్‌యు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**వెల్దండ :** ఏఐసిసి మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు బుధవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా రాహుల్ గాంధీ పేరుతో ప్రత్యేకంగా తయారుచేసిన కేకు కట్ చేసి సంబరాలు నిర్వహించారు. అనంతరం స్వీట్లు , పండ్లు పంపించేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మోతిలాల్ నాయక్, సీనియర్ నాయకులు. మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి. తాలూకా కిసాన్ సెల్ అధ్యక్షులు పర్వత్ రెడ్డి. సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ . మాజీ సర్పంచ్ రామచంద్రయ్య. పుల్లయ్య. ఎర్ర శీను ముదిరాజ్, తక్కెళ్ళపల్లి శేఖర్, శ్రీనివాస్ యాదవ్. నాగేష్ గౌడ్. హమీద్, ముదిగొండ రమేష్, మల్లేష్ ముదిరాజ్. పంతుల నాయక్, లాలూ నాయక్. తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.





## రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే ధ్యేయం
## - డీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి





**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** ప్రజలను ఏకం చేసేందుకు రాహుల్ గాంధీ భారత్ జోడోయాత్ర చేపట్టారని డీసీసీ అధ్యక్షుడు, దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో సోమవారం రాహుల్ గాంధీ జన్మదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తదితరులు కేక్ కట్ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ రాహుల్ గాంధీ కన్యకుమారి నుంచి కాశ్మీర్ వరకు 4వేల కిలోమీటర్లు భారత్ జోడోయాత్ర చేపట్టి ప్రజాసమస్యలను తెలుసుకున్నట్లు తెలిపారు. రాహుల్ గాంధీ పోరాటపటిమ పట్ల యావత్ భారతదేశంతోపాటు ప్రపంచవ్యాప్తంగా చర్చించుకుంటున్నట్లు తెలిపారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో పనిచేస్తున్నందుకు మాకెంతో గర్వంగా ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడం, రాహుల్ గాంధీని ప్రధానిగా చేయడమే ధ్యేయంగా పనిచేస్తామని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, మున్సిపల్ చైర్మన్ అనంద్ కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ , టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, నాయకులు రంగారావు, ఎస్.వెంకటేశ్, సీజే బెనహర్, బెక్కరి అనిత, సిరాజ్ ఖాద్రీ, జహీర్ అఖ్తర్, లక్ష్మణ్ యాదవ్, సాయిబాబా, అజ్మత్ అలీ, రాములుయాదవ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే తదితరులు ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. – బోయపల్లి వార్డులో లిరక్తదాన శిబిరం : రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని స్థానిక బోయపల్లి వార్డులో జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ హక్ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని డిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ప్రారంభించారు. రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన అబ్దుల్ హక్ ను ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ కొత్వాల్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## దేశానికి కాబోయే ప్రధాని రాహుల్ గాంధీ
## - ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** దేశానికి కాబోయే ప్రధాని రాహుల్ గాంధీయే అని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. బుధవారం రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలను జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌక్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి సంబరాలను జరుపుకున్నారు. కార్యకర్తలను ఉద్దేశించి ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ... దేశాన్ని పాలించిన నెహ్రూ, ఇందిరమ్మ ఆశయ సాధనకు కార్యకర్తలు, నాయకులు పని చేయాలని వారి స్ఫూర్తితో దేశంలోని పేదలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని ఆయన అన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలోనే తెలంగాణ రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులు నిర్మించారని, ఆ ప్రాజెక్టుల ఫలితంగానే నేడు తెలంగాణ రాష్ట్రం పాడి పంటలతో సుభిక్షంగా కళకళలాడుతుందని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ అని ఆయన అన్నారు. అంతకుముందు పెద్ద ఎత్తున బాణసంచా కాల్చి రాహుల్ గాంధీ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ కార్యకర్తలు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, కాంగ్రెస్ నాయకులు చీర్ల చందర్, పీసీసీ సభ్యులు డి.శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, కాంగ్రెస్ నాయకులు లక్కాకుల సతీష్, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ శంకర్ నాయక్, సత్యశీలారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం మహాదానం :
## - దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి

**పాలమూరు మేజర్ న్యూస్ :** రక్తదానం మహా దానమని డిసిసి అధ్యక్షుడు దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు. ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ హక్ ఆధ్వర్యంలో స్థానిక బోయపల్లి 16వ వార్డ్ లో సోమవారం ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని డిసిసి అధ్యక్షులు, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా గత నాలుగు సంవత్సరాల నుండి అబ్దుల్ హాక్ రక్త దాన శిబిరం నిర్వహిస్తున్నందుకు వారికి, వారి సహచరులను అభినందించారు, రక్తదానం చేసిన 54 మందికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఉబెదుల్ల కొత్వల్, మున్సిపల్ చైర్ పర్సన్ ఆనంద్ కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వాసు యాదవ్, జిల్లా మీడియా కన్వీనర్ బెనహర్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖద్రి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు సాయిబాబా, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, నాయకులు ఫయాజ్, మల్లు నర్సింహారెడ్డి, చంద్రశేఖర్, అజ్మత్ అలీ, కౌన్సిలర్లు మోతిలాల్, జే.నర్సిములు శరత్ చంద్ర, కుమార్, కావలి చందు, రవి ,వెంకటయ్య, అన్వార్, షకీల్, ఆమెర్,, సల్మాన్, రవి, ఇమ్రాన్, రఫీక్, మోహన్ పాల్గొన్నారు.











## రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు
## పాల్గొన్న అచ్చంపేట ఎమ్మెల్యే డా వంశీకృష్ణ

**అచ్చంపేట మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ యువ నేత పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకల సందర్భంగా బుధవారం అచ్చంపేట పట్టణంలోని రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలో డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ కేక్ కట్ చేసి ఆనందంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర ద్వారా భారత దేశంలో పర్యటించి ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ ప్రజాసంరక్షణకు కృషి చేసినటువంటి మహానాయకుడు రాహుల్ గాంధీ అని, భారత రాజ్యాంగం ప్రజాస్వామ్యం హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్నటువంటి యువనేత రాహుల్ గాంధీ అవినీతి,అక్రమాలకు వ్యతిరేకంగా పోరాడుతూ యువతకు మార్గదర్శకంగా నిలుస్తున్న నాయకుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,అభిమానులు పాల్గొన్నారు.

**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి రాహుల్ గాంధీకి శుభాకాంక్షలు తెలిపారు. సంధర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బంగ్లా రవి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాజశేఖర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజల శ్రేయస్సుకు అనుగుణంగా ముందుకు నడిపిస్తూ,ఇంట్లో ఉంటే చెప్పేది నమ్మలేక జనంలోకి వెళ్లి చూసిందే నమ్ముతాను అనుకోని భారత్ జోడో యాత్ర ద్వారా దేశ ప్రజల సమస్యల్ని సాధ్య పడ్డంత తెలుసుకున్నాడు అని అన్నారు.ప్రతిపక్షంలో ఉంటూ ఎన్నో రకాల ఇబ్బందులు ఎదుర్కొంటూ తనకి పదవి లేకుండా చేసినా, తనకి ఇల్లే లేకుండా చేసినా ఈ దేశమే నా ఇల్లు అంటూ తన నూతన ప్రయాణం మొదలు పెట్టి భారత్ జోడో యాత్ర విజయవంతం చేసిన ఘనత రాహుల్ గాందీకే దక్కింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు , యూత్ నాయకులు, ఎన్ఎస్యూఐ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**వంగూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత ఎంపీ రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో మండల జెడ్పిటిసి కెవిఎన్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పండిత్ రావు ఎంపిటిసి రమేష్ గౌడ్ వెంకట్ రెడ్డి పర్వతాలు తిరుమలయ్య జంగయ్య వెంకటేశ్వరరావు మధుకర్ రెడ్డి శివశంకర్ గఫూర్ కృష్ణ జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

**శ్రీరంగాపూర్ మేజర్‌న్యూస్:** బిశ్రీ రంగాపురం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ లో రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన శ్రీ రంగాపురం జెడ్పీటీసీ మరియు డీసీసీ అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్ , మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాములు యాదవ్ మరియు మండల కాంగ్రెస్ నాయకులు. ఈ సందర్భంగా రాజేంద్ర ప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ గత 10 ఏళ్లుగా ఆటుపోట్లు ఎదురుకున్న కాంగ్రెస్ పార్టీకి బలమైన పోరాడే వృక్షం రాహుల్ గాంధీ అటు బీజేపీకి ఇటు మోదీకి పార్లమెంట్ లోపల, పార్లమెంట్ బయట ఆడుకున్న వ్యక్తి రాహుల్ గాంధీ ,విద్వేషపు మార్కెట్ లో ప్రేమ దుకాణం అంటూ జోడో యాత్ర మొదలు పెట్టి కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేసి అట్టడుగున ఉన్న కాంగ్రెస్ పార్టీని ఉవ్వెత్తున దూసుకొని రావడంలో రాహుల్ గాంధీ పాత్ర ఎనలేనిది అని అన్నారు.జోడో యాత్ర 2.0మొదలు పెట్టి ఉత్తర భారతదేశం నుంచి మధ్య భారతదేశం వరకు సున్నా నుంచి యూపి,రాజస్థాన్,హర్యానా,పంజాబ్ లాంటి రాష్ట్రాలలో బీజేపీకి చుక్కలు చూపించిన వ్యక్తి రాహుల్ గాంధీ అని అన్నారు. అనునిత్యం పేద ప్రజాల పక్షాన నిలచే నాయకుడు రాహుల్ గాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల అధ్యక్షులు బి.రాములు యాదవ్ , టాన్ అధ్యక్షుడు బి. కుమ్మరి గోవిందు, సింగిల్ విండ్ డైరెక్టర్ శ్రీనివాస్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రామచందర్, ఉపాధ్యక్షులు విష్ణు, కమలాపూర్ ఎంపిటిసి ఎల్లస్వామి, ఉపాధ్యక్షులు అశోక్ రెడ్డి, కమలాపూర్ గ్రామ అధ్యక్షుడు స్వామి, వెంకటాపూర్ గ్రామ అధ్యక్షుడు వెంకటస్వామి, ఎస్టీ సెల్ రఘు, మండల ఎస్సీ సెల్ కోశాధికారి, రంజిత్, మండల సెక్రెటరీ శివ నారాయణ, టౌన్ గ్రామ ఉపాధ్యక్షులు రామరాజు, ఎస్సీ సెల్ శీను, తిరుపతయ్య, రవి, బి ఆంజనేయులు, యూత్ కాంగ్రెస్ నాయకులు గంగాధర్, చందు, రాముడు, సోషల్ మీడియా సోప్పరి రమేష్, లోకేష్, గాలన్న, రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## బీడీ ప్యాకింగ్ వర్కర్స్ వేతనాలు పెంపు



**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** 1000 బీడీ ప్యాకింగ్ కు 85 పైసలు పెరుగుదలలి లిగతంలో ఏడు రూపాయల 65 పైసలు పాత ఒప్పందం పైన .పెరిగిన వేతనం 85 పైసలు, మొత్తం కలిపి ఎనిమిది రూపాయల 50 పైసల్ 1000 బీడీలకు ఒప్పందం గత మే నెల నుండి అమలు చేయవలసి ఉంటుందనీ ఐ ఎఫ్ టి యు రాష్ట్ర కార్యదర్శి కే సూర్యం తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జే ఎన్ దేవదానం అన్నారు ప్యాకింగ్ వర్కర్స్ అందరూ గత మే నెలలో ఫస్ట్ నుండి లెక్క మేనేజ్మెంట్తో తీసుకోవాల్సి ఉంటుంది. ప్యాకింగ్ వర్కర్స్ అందరూ ఈ విషయాన్ని గమనించి పెరిగిన వేతనము తీసుకోవాలని ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ నాయకులు కొండన్న, ఉపాధ్యక్షుడు కోళ్ల వెంకటన్న, వనపర్తి జిల్లా కార్యదర్శి పి అరుణ్ కుమార్, జిల్లా అధ్యక్షులు సామేలు పత్రిక ముఖంగా తెలియ జేస్తున్నామన్నారు. ఈ ఒప్పందం రెండు సంవత్సరముల వరకు కొనసాగుతుంది ,ఇది మేనేజ్మెంట్ తో కుదిరిన ఒప్పందాన్ని అన్ని ఫ్యాక్టరీ యజమానులు అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

## నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలి



**మక్తల్ మేజర్ న్యూస్ :** జాతీయ నులి పురుగుల దినోత్సవం సందర్భంగా ఈనెల 20వ తేదీన 1 నుంచి 19 ఏళ్ల లోపు వారికి నులి పురుగులు నివారించడానికి ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలని కోరుతూ, మఖ్తల్ సబ్ సెంటర్ నుంచి ర్యాలీ తీసినట్లు డాక్టర్ హబీబ్ తెలిపారు. గురువారం ఖచ్చితంగా సూచించిన వారికి ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలని కోరారు. కార్యక్రమంలో ఏయన్ యం శశికళ, అనసూయ, రాజేశ్వరి, అంగన్వాడీ ,ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## నూతన జిల్లా కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలిపిన బిజెపి జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** జిల్లా నూతన కలెక్టర్ , జిల్లా మేజిస్ట్రేట్ గా బాధ్యతలు చేపట్టిన ఆదర్శ్ సురభి ని బిజెపి జిల్లా అధ్యక్షులు దుప్పల్లి నారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకాపు మాధవరెడ్డి, అక్కల రామన్ గౌడ్ లు కలిసి శుభాకాంక్షలు తెలిపి, శాలువాతో ఘనంగా సన్మానించారు.

## అంత్యక్రియలలో పాల్గొన్న జెడ్పిటిసి



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీ రంగాపురం మండల పరిధిలోని తాటిపాముల గ్రామానికి చెందిన టీచర్ శంకర్ గౌడ్ తల్లి అనసూయమ్మ అనారోగ్యంతో కన్నుమూశారు. విషయం తెలుసుకున్న శ్రీ రంగాపురం జెడ్పీటీసీ మరియు డీసీసీ అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్ మరియు శ్రీ రంగాపురం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాములు యాదవ్ వారి అంతక్రియలో పాల్గొని వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లపుడూ అండగా ఉంటుంది అని రాజేంద్ర ప్రసాద్ యాదవ్ తెలిపారు. వారితో పాటు రంజిత్,సోప్పరి రమేష్ , షేర్ పల్లి వెంకటేష్ సాగర్, తదితరులు ఉన్నారు.

# జర్నలిస్టులందరికి డబుల్ బెడ్రూం ఇవ్వాలి

### - సమస్యల సాధనకు ఉద్యమం చేద్దాం - టిడబ్ల్యుజెఎఫ్ నాయకులు యాదగిరి, బండి విజయ్ కుమార్





**మహబూబ్‌నగర్, మేజర్ న్యూస్ :** మహబూబ్‌నగర్ జిల్లాలో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టుల అందరికి డబుల్‌బెడ్‌రూంలు ఇవ్వాలని, ఇందుకు ప్రభుత్వం తక్షణం చర్యలు తీసుకోవాలని టిడబ్ల్యుజెఎఫ్ నాయకులు యాదగిరి, బండి విజయ్ కుమార్‌లు కోరారు. జిల్లావ్యాప్తంగా సంఘం సభ్యత్వాలు చేయించాలని, పాత్రికేయుల సమస్యల సాధనకై ఉద్యమం చేద్దామని వారు పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పాతబస్టాండ్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశం జిల్లా కార్యదర్శి గోపాల్ అధ్యక్షతన జరిగింది. సీనియర్ జర్నలిస్టులు యాదగిరి, బండి విజయ్ కుమార్, ఉమా మహేశ్వర్ రావు, మహమ్మద్ రఫి చేతుల మీదుగా పలువురు జర్నలిస్టులకు సభ్యత్వాలు ఇచ్చారు. అనిల్ కుమార్, అరగిద్ద, మహమ్మద్ సిరాజ్, మహమ్మద్ తారీఖ్, సహ్నాహజ్ అలీ అఫ్రోజ్ లకు సంఘంలో చేర్పించి సభ్యత్వాలు అందజేశారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ నాయకులు మాట్లాడుతూ జర్నలిస్టుల ఐక్యత కోసం కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. జాతీయ స్థాయిలో సమావేశాలు ఎక్కడ జరిగిన మహబూబ్‌నగర్ నుండి ఫెడరేషన్ జర్నలిస్టులు పాల్గొంటారు అని గుర్తు చేశారు. ఎలక్ట్రానిక్ మీడియ, ప్రింట్ మీడియ, ఉర్దు, తెలుగు పత్రికల్లో పనిచేసే అందరిని కలుపుకొని పోయి సమస్యల సాధనకై కృషిచేయాలని సూచించారు. జర్నలిస్టుల సమస్యల సాధనకోసం పోరాటాలు చేస్తున్న ఏకైక సంఘం ఫెడరేషన్ అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యం.డి. రఫీ, ఎలక్ట్రానిక్ మీడియ, జిల్లా అధ్యక్ష కార్యదర్శి పసుపుల శ్రీనివాస్, పులిద్వాల రవి కాంత్, జిల్లా సహాయ కార్యదర్శి రామకృష్ణ, జర్నలిస్టులు నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## 1 నుండి 19 సం.ల వయసు గల పిల్లలు నులి పురుగుల మాత్రలు వేసుకోవాలి

### - జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. సుధాకర్ లాల్



**నాగర్ కర్నూలు ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా , 1 నుండి 19 సంవత్సరాల వయసు లోపు పిల్లలకి ఉచితంగా ఆల్బెండజోల్ మాత్రలు అందజేస్తున్నామని డాక్టర్ సుధాకర్ లాల్ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విద్యార్థులు శుభ్రత పాటించకుండా కలుషిత ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల శరీరంలో నులిపురుగులు,కొంకి పురుగులు,ఎలికా పాములు తయారైతాయని,వాటిని నివారణకు ఆల్బెండజోలు మాత్ర విశేషంగా పని చేస్తుందని అన్నారు, శరీరంలో నులి పురుగులు ఉండటం వల్ల విద్యార్థి ఏకాగ్రత, శ్రద్ధ, మానసిక, శారీరక పెరుగుదల, చురుకుదనం మందగిస్తాయని దీని ద్వారా పాఠశాలకు వెళ్లే హాజరు శాతం తగ్గుతాయని అన్నారు. మన జిల్లాలో 2,08,115 మందిని గుర్తించామని, జిల్లాలో 225,000 అల్బెండజోల్ మాత్రలు అందుబాటులో ఉంచామని, రెపు జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాథమిక అరోగ్య కేంద్రాల పరిదిలోని అన్ని అంగన్వాడి కేంద్రాలు, ప్రాథమిక పాఠశాలలు, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలల, ప్రవైట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు,డిగ్రీ కళాశాలలో,గుర్తించిన బడి బయట ఉన్న వారికి ఆల్బెండజల్ మాత్రలు ఉచితంగా వేస్తామని అన్నారు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో, కళాశాలలో చదువుతున్న విద్యార్థులు ఈనెల 20న హాజరుకాకున్న, లేదా ఎటువంటి కారణాలతో అయిన మాత్రలు వేసుకోనీ వారికి తిరిగి 27న నిర్వహించే మాప్ ఆఫ్ డే నా అల్బెండజోల్ మాత్రలను వెహిస్తామన్నారు. ఈ మాత్రలు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు ద్వారా అందజేస్తామని అన్నారు. ప్రతి విద్యార్థి భోజనం చేసిన తర్వాతనే మాత్రను స్వీకరించాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థ కార్యకర్తలు, మహిళా సంఘ సభ్యులు, సామాజిక నాయకులు, ప్రైవేట్ పాఠశాలల నిర్వాహకులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సహకరించాలనికోరారు.

## కార్మికుల సమస్యలు పరిష్కరించాలి : సిఐటియు జిల్లా అధ్యక్షుడు బి, ఆంజనేయులు





**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** గ్రామపంచాయతీల కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు బి, ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్, సిఐటియు కల్వకుర్తి మండల కమిటీ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు, ధర్నాను ఉద్దేశించి సిఐటియు జిల్లా అధ్యక్షులు బి. ఆంజనేయులు మాట్లాడుతూ పెండింగ్ వేతనాలు చెల్లించాలని గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేసి పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలన్నారు, కనీస వేతనం 26,000 చెల్లించాలని డిమాండ్ చేశారు, కొన్ని గ్రామాల్లో మల్టీపర్పస్ విధానం వల్ల ముగ్గురు జీతం ఐదు మంది పంచుకుంటున్నారని, వారికి వచ్చే ఎనిమిది తొమ్మిది వేల జీతం మూడు నెలలు నాలుగు నెలలకు ఒకసారి రావడం వల్ల కుటుంబంలో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు, చాలీచాలని జీతాలతో ప్రతినెల అప్పులు వెళ్ళదీయాల్సి వస్తుందని అన్నారు, ప్రజల ఆరోగ్యాలు కాపాడుతున్న కార్మికులను ప్రభుత్వాలు గుర్తించి ప్రతి నెల 5వ తారీఖున జీతాలు వచ్చేటట్టు చేయాలన్నారు, సంవత్సరానికి రెండు జతల బట్టలు మాస్కులు గ్లౌజులు సబ్బులు నూనెలు సప్లై చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీవో వెంకట రాములు అందజేశారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు మహేష్, శంకర్, ఉపాధ్యక్షులు మైసమ్మ ,అర్జున్ సహాయ కార్యదర్శి మల్లేష్, మరియు కృష్ణయ్య, వెంకటమ్మ బాలయ్య, పరశురాములు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బక్కయ్య తదితరులు ఉన్నారు.

## రక్తహీనతపై అవగాహన సదస్సు కార్యక్రమం



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** ప్రపంచ సికిల్ సెల్ ఎనీమియా( రక్తహీనత) నిర్మూలనపై అవగాహన కార్యక్రమాన్ని చాకలి పల్లి గ్రామంలో నవాబుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నరేష్ చంద్ర ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ అత్యంత సాధారణ రక్తాన్ని సికిల్ సెల్ అనీమియా అంటారు అని,పరీక్షల ద్వారా రక్తహీనత తొందరగా గుర్తించి ట్రీట్మెంట్ ఇవ్వడం ద్వారా జబ్బును అధిగమించవచ్చని తెలియజేశారు. గ్రామంలో ఇప్పటివరకు మొత్తం 60 మందికి రక్త పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. దీర్ఘకాలంగా కామెర్లు ఉండి ,శరీరం పాలిపోయి ఉండి ,చేతులు వేళ్ళు వంపు తిరిగి ఉండడం,ప్లీహం వాచి ఉండడం గల వారిని గుర్తించి ట్రీట్మెంట్ ఇవ్వడం జరుగుతుందని ముఖ్యంగా సికిల్ సెల్ ఎనీమియా ఉన్నవారు ధూమపానము, మద్యపానము అసలు చేయకూడదని తెలియజేశారు.ఈ సికిల్ సెల్ అనీమియా పై అవగాహన కార్యక్రమాలు ఈనెల 19 నుండి జూలై 3 తారీకు వివిధ గ్రామాల్లో చేపడతామని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది రాములు, అవినాష్ జగదీష్,గ్రామ పంచాయతీ సెక్రెటరీ నరేందర్ మాజీ ఎంపీటీసీ అంబి బాయ్ మాజీ సర్పంచ్ రాములమ్మ శేఖర్ చెన్నయ్య అంజయ్య చంద్రశేఖర్ స్థానిక ఏఎన్ఎం పుష్పలత ఆశా కార్యకర్త పార్వతమ్మ అంగన్వాడి రాములమ్మ పాల్గొన్నారు.

## మాధవరావుపల్లి పాఠశాలను సందర్శించిన ఎంపీడీవో



**పానగల్ (మేజర్ న్యూస్):** మండల పరిధిలోని మాధవరావు పల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను బుధవారం పానగల్ ఎంపీడీవో కోటేశ్వర్ మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్‌తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల తరగతి గదులకు వెళ్లి విద్యార్థుల విద్యాసామర్థ్యాలను తెలుసుకున్నారు, అనంతరం విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజనాన్ని ఆయన పరిశీలించారు, ప్రభుత్వం మంచి లక్షయంతో ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు మధ్యాహ్నం భోజనాన్ని ఏర్పాటు చేస్తుందని విద్యార్థులకు నాణ్యతతో రుచికరమైన భోజనాన్ని అందించాలన్నారు, పాఠశాల పరిసరాలను పరిశీలించిన ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. పాఠశాలలో విద్యార్థుల నమోదుపెంచాలని ఉపాధ్యాయులను సూచించారు, కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎమ్ వీరస్వామి, పంచాయతీ కార్యదర్శి శ్రీరామ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సివిల్స్ పరీక్షల శిక్షణ కొరకు దరఖాస్తుల ఆహ్వానం

**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** యుపిఎస్సి - 2025 సివిల్స్ ప్రిలిమినరీ మెయిన్ పరీక్షల శిక్షణ కొరకు అర్హులైన ఎస్సీ అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎం%వీ% శ్వేతా ప్రియదర్శిని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 17 నుండి జూలై 10వ తేదీ వరకు టిఎస్ స్టడీ సర్కిల్ అనే వెబ్ సైట్ ద్వారా డిగ్రీ విద్యార్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. వార్షిక ఆదాయం 3.00 లక్షలకు మించకుండా ఉన్న అభ్యర్థులకు టీజీస్సీ స్టడీ సర్కిల్, హైదరాబాద్ లో 10 నెలల పాటు ఉచిత రెసిడెన్షియల్ కోచింగ్ ఇవ్వనున్నట్లు ఆమె తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఎంపిక ప్రవేశ పరీక్ష జులై, 21న ఎస్సీ స్టడీ సర్కిల్ బంజారాహిల్స్, నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలో అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు వ్రాత పరీక్ష ద్వారా 100 మంది అభ్యర్థులను ఎంపిక చేయడంజరుగుతుందన్నారు. ఇతర వివరాలకు 040-23546552, 8121626423 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

# విద్య వైద్యం సాగునీరు పరిశ్రమల పై ప్రత్యేక దృష్టి

**- పాఠశాలలో మౌలిక వసతుల కోసం 70 లక్షల కేటాయిస్తాం - ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ**








**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట పట్టణంలోని సాయి నగర్ కాలనీలో గల ప్రభుత్వ పాఠశాలను బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట ముగింపు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల తరగతి గదులను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ విద్యా, వైద్యం, సాగునీరు, పరిశ్రమల ఏర్పాటు వంటి వాటిపై తాను ప్రత్యేక దృష్టి పెట్టినట్లు చెప్పారు. పాఠశాలలో మౌలిక వసతుల కోసం 70 లక్షలు మంజూరు చేయనున్నట్లు తెలిపా రు. పాఠశాలల్లో విద్యార్థుల శాతం పెంచాలని అని అన్నారు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు గాజుల వెంకటేష్ కుమారుని అచ్చంపేట హైస్కూల్లో ఆరవ తరగతిలో చేర్పించడం చాలా సంతోషంగా ఉందని విద్యార్థిని తల్లిదండ్రులను ఎమ్మెల్యే సన్మానించారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు న్యాన్యమైన విద్య అందుతుందని అన్నారు. నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కొరకై రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకై ముఖ్యమంత్రి పాఠశాల భవనాలు పునర్నిర్మాణానికి 2000 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఒకే ఉపాధ్యాయుడు ఉన్న బడులను మూసి వేయవద్దని ప్రభుత్వం నిర్ణయించిందని, 11 వేల ఉపాధ్యాయ పోస్టులతో మెగా డీఎస్సీకి ఇప్పటికే నోటిఫికేషన్ విడుదల విడుదల చేయడం జరిగిందని అన్నారు. సమస్యల పరిష్కారానికి త్వరలో విద్యా కమిషన్ మరియు వ్యవసాయ కమిషన్ను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచడానికి జయశంకర్ బడిబాట కార్యక్రమం ప్రారంభిం చి విద్యార్థుల సంఖ్యను పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వ ఉపాధ్యాయులు అధికారులు కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బందితోపాటు మండల విద్యాధికారి రామారావు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పూర్తి చేయాలి - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి





**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** అమ్మ ఆదర్శ పాఠశాల పనులు నెల చివరి నాటికి పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. వనపర్తి కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత బుధవారం మధ్యాహ్నం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పురోగతి పై విద్యా శాఖ, ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. వనపర్తి జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాల కింద 345 పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనలో కమిటీ ల ద్వారా పనులు చేయించడం జరుగుతుందనీ జిల్లా విద్యా శాఖ అధికారి గోవిందరాజులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల పనుల పై మండలాల వారీగా పూర్తి అయిన పనులు, ఇంకా పూర్తి కాకుండా పనులు కొనసాగుతున్న వాటి వివరాలు, ఆలస్యానికి గల కారణాలను ఏ. ఈ లను ప్రశ్నించారు. జూన్ మాసం చివరికల్లా అన్ని పాఠశాల పనులు పూర్తి కావాలని, ఇంకా పనులు ప్రారంభం కాకుండా ఒక్క పాఠశాల మిగిలి ఉండకూడదని ఆదేశించారు. కార్యనిర్వహక ఇంజనీర్లు, డి. ఈ.లు తరచుగా పాటశాలలు సందర్శించి పనుల్లో వేగం పెంచాలని, నాణ్యతలో రాజీ పడేది లేదని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి. ఈ. ఓ గోవిందరాజులు, సి.పి. ఓ చంద్రశేఖర రాజు, టి.ఎస్. ఈ. డబ్లూ. ఐ.డి.సి. ఉప కార్య నిర్వాహక ఇంజనీరు శ్రీనివాస్, పంచాయతీ రాజ్ డి. ఈ.లు, ఏ. ఈ. లు తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ నీళ్లొస్తున్నాయా.?





**కృష్ణ మేజర్‌న్యూస్:** మండలంలోని కున్సి,గుడేబల్లూర్ గ్రామలలో బుధవారం మిషన్ భగీరథ నీళ్ళ పై ఎంపీడీవో జానయ్య ఇంటింటి సర్వే చేపట్టారు. మిషన్ భగీరథ ద్వారా గ్రామంలోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన త్రాగునీళ్ళు వస్తున్నాయా!,ఎన్ని రోజులకు ఒకసారి వస్తున్నాయి.నల్లా కలెక్షన్లు ,పలు అంశాలపై వివరాలు సేకరించిన్నట్లు ఎంపీడీఓ తెలిపారు. ఇంటి యజమాని పేరు మరియు కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేయటంతో పాటు ఇంటి పోటో, కుల్లాయి(నల్లా) పోటో , మొబైల్ ఫోన్ నెంబర్ సహా ప్రత్యేకమైనా యాప్ లో నమోదు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇప్పటి వరకు మండల వ్యాప్తంగా 65 శాతం మిషన్ భగీరథ ఇంటింటి సర్వే పూర్తయిన్నట్లు ఎంపిడిఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జానయ్య,ఏపివో చంద్రశేఖర్, లక్ష్మణ్ రావు, ఉమాపతి, పంచాయతీ కార్యదర్శులు రఘు, భగత్ సింగ్, ఫీల్డ్ అసిస్టెంట్ సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన
విద్యావంతులకు, విలేకరులకు
వనపర్తి జిల్లా : కొత్తకోట, మదనాపురం, ఆత్మకూర్, అమరచింత, పెబ్బేర్ రూరల్, ఖిల్లాఘణపురం, ఏదుల
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
9948271112,
7702532903